## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 13 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వెల : 2.00


## మోడీని కలిసిన అమెరికా ఉపాధ్యక్షుడి కుటుంబం



ప్రధాని మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించారు. మంగళవారం ఏఐ సమ్మిట్ జరిగింది. ఈ సమ్మిట్‌కు ప్రధాని మోడీ అధ్యక్షత వహించారు. ఇక పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్‌తో సమావేశమయ్యారు. ఏఐ సదస్సు అనంతరం వారి భేటీ జరిగింది. సదస్సులో మోడీ బాగా మాట్లాడారని జేడీ వాన్స్ ప్రశంసించారు. అంతేకాకుండా ట్రంప్ మొదటి పరిపాలన కాలంలో కలిసి పని చేసిన విషయాలను మోడీ గుర్తుచేశారు. వాషింగ్టన్ అణు సాంకేతిక పరిజ్ఞానంపై జేడీ వాన్స్-మోడీ మధ్య చర్చలు జరిగాయని వైట్‌హౌస్ తెలిపింది. అంతేకాకుండా ఇరువురు నాయకులు ద్వైపాక్షిక సంబంధాలపై కూడా చర్చించారని పేర్కొంది.ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 13న వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం కానున్నారు. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన్ను కలిసిన ప్రపంచ నాయకుల్లో మోడీ ఒక్కరు కావడం విశేషం. అంతేకాకుండా కొద్ది రోజులకే ట్రంప్ నుంచి మోడీకి ఆహ్వానం రావడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

## నారసింహుడికి ‘చక్రస్నానం’

### వైభవంగా జరుగుతున్న పాతగుట్ట బ్రహ్మోత్సవాలు




యాదగిరిగుట్ట దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఇవాళ మధ్యాహ్నం ఆలయంలో అర్చకులు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకారంలో స్వామిఅమ్మవార్లను ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితుల వేదపారాయణాలు, యజ్ఞాచార్యుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామిఅమ్మవార్ల చక్రస్నాన మహోఘట్టాన్ని కనులపండువగా జరిపారు.

## ఏప్రిల్ 1 నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ..!




తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మార్చి 30న అంటే.. ఉగాది నాడు ప్రారంభించాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉగాది నెలాఖరులో వచ్చింది కాబట్టి ఏప్రిల్ 1 నుంచి బియ్యం ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నవంబర్ వరకూ ఇచ్చేందుకు 16 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. కాగా సన్నాలకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్నందున వాటి సాగు విస్తీర్ణం పెరిగింది.

## యశస్వి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 12(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ పట్టణం లోని 53 వ డివిజన్ భీమారం ప్రధాన రహదారి లో నూతనంగా ఏర్పాటు చేసిన యశస్వి హాస్పిటల్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి రెడ్యా నాయక్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి చిన్న వయసులోనే డాక్టర్ వృత్తిని చేపట్టి పేదలకు సహృదయం తో సేవ చేయాలనే సదుద్దేశం తో హాస్పటల్లో స్థాపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా హాస్పటల్ డాక్టర్లు అయినా డాక్టర్ చైతన్య డాక్టర్ పృథ్వీరాజ్ రాథోడ్ లకు శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలని ఆలోచనతో ఈ డాక్టర్ వృత్తిని స్వీకరించడం జరిగిందని పేదలకు అందుబాటులో ఉంటూ లాభాపేక్ష లేకుండా స్వచ్ఛమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ చైతన్య అన్నారు డాక్టర్ పృథ్వీరాజ్ రాథోడ్ మాట్లాడుతూ అందరికీ అందు బాటులో ఉండే ఆధునాతనమైన వైద్య సేవలను అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు నాయకులు పులి అనిల్ కుమార్ కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్, జక్కుల రజిత, డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు మన్నె బాబురావు గడ్డం శర్మ శివరాం ప్రసాద్ చల్ల సుమంత్ యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మరియు వరంగల్ ప్రముఖ న్యాయవాది అరుణ్ కుమార్ జాతీయ సైన్ సభ్యులు జై సింగ్ రాథోడ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రెడ్ బకెట్‌లో బిర్యానీ తిన్నారా..?

### అధికారులు విస్మయం వ్యక్తం




వరంగల్‌లోని ఖిలా వరంగల్ కోట రోడ్‌లో ఉన్న రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తనిఖీలు చేశారు. ఈ బిర్యానీ సెంటర్‌లో నిల్వ ఉంచిన బిర్యానీని కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడింది. ఫ్రిడ్జ్‌లో స్టోర్ చేసిన బిర్యానీ బకెట్లు కనిపించడంతో అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. పరిసరాల అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించారు. నిల్వ ఉంచిన ఆహారం కస్టమర్లకు ఇస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నిర్వాహకులకు అధికారులు జరిమానా విధించారు. బిర్యానీని నిల్వ ఉంచి కస్టమర్లకు ఇస్తున్నందుకు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచినందుకు వరంగల్ రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్ నిర్వాహకులకు సంబంధిత అధికారి రాజిరెడ్డి రూ. 20 వేల జరిమానా విధించారు. ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్‌ప్రకారం కిచెన్‌ను ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచాలి. కుళ్లిపోయిన కూరగాయాలు, ఎక్స్‌పైరీ అయిన ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు చెక్‌చేసి బయటపడేయాలి. నిల్వ ఉంచిన మాంసాన్ని ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదు. లేబుల్స్‌ఉన్న ఫుడ్?ను మాత్రమే సర్వ్?చేయాలి. ఫుడ్‌ఐటమ్స్‌లో వాడే పదార్థాలపై మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌డేట్, ఎక్స్‌పైరీ డేట్ ఖచ్చితంగా ముద్రించి ఉండాలి. వెజ్?ఫుడ్, నాన్‌వెజ్‌ఫుడ్‌ప్రియులు వేరు వేరుగా ఉంటారు కాబట్టి ఎప్పుడూ రెండు రకాలను ఒకే చోట నిల్వ చేయకూడదు. చెఫ్‌లతో పాటు అక్కడ పని చేస్తున్న సిబ్బంది తల వెంట్రుకలు ఫుడ్?లో పడకుండా హెడ్? క్యాప్ పెట్టుకోవాలి. కానీ ఈ రూల్స్‌చాలా రెస్టారెంట్లు, హోటళ్లు పాటించడం లేదు. అంతేగాకుండా క్వాలిఫైడ్‌చెఫ్‌లను పెట్టుకోకుండా వంట ఎవరికి వస్తే వారిని నియమించుకుంటున్నారు. ఈ లోపాలన్నీ బయటపడతాయని చాలా హోటల్స్, రెస్టారెంట్లు తమ కిచెన్?ను ఎవరికీ కనిపించకుండా జాగ్రత్త పడుతున్నాయి.

## మినీ మేడారం జాతరకు,1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు




తాడ్వాయి ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర అయిన మినీ మేడారం జాతరకు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రానికి కూడా భక్తులు తరలివస్తుంటారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ములుగు జిల్లాను నేర రహితంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు ములుగు జిల్లా పోలీస్ సూపర్డెంట్ డాక్టర్ శబరీష్ తెలిపారు. అందులో భాగంగా మినీ జాతరకు ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల నుంచి 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. ట్రాఫిక్ కంట్రోల్‌ట్రాఫిక్ కంట్రోల్ లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం డైవర్షన్ పాయింట్లు, పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రోడ్లమీద పార్కింగ్ చేయకుండా ఎప్పటికప్పుడు సమీక్షించే విధంగా బైక్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశారు. డ్రోన్ ల ద్వారా, అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ట్రాఫిక్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పరిశీలిస్తుంటారు. అనుకోని సందర్భంలో ఏదైనా వెహికల్, ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడితే వెంటనే సమస్యను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య ఉండదు. క్రౌడ్ మేనేజ్మెంట్‌మేడారంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో, గద్దెల వద్ద బందోబస్తు చేసే సిబ్బంది భక్తులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. భక్తులు సులువుగా ప్రశాంతంగా దర్శనాలు చేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. క్రైమ్ కంట్రోల్‌మేడారం కు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. క్రైమ్ స్టాప్ గద్దెల వద్ద, జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో అలాగే క్యూలైన్లలో మఫ్టీలలో తమ విధులు నిర్వహిస్తూ, ఎటువంటి దొంగతనాలు జరగకుండా భక్తులకు మంచి ప్రొటెక్షన్ కల్పిస్తారు. అలాగే పాత నేరస్తులను గుర్తుపట్టే విధంగా ఇన్ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వివిఐపి సెక్యూరిటీ మినీ మేడారం జాతర సందర్భంగా వివిఐపీలు దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

## ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో 14వ వార్షికోత్సవ వేడుకలు




**హసన్ పర్తి ఫిబ్రవరి 12(మనవార్త ప్రతినిధి):** హసన్పర్తి మండలంలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో 14వ వార్షికోత్సవ వేడుకలు (స్పందన్-2025) ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మాజీ జాయింట్ డైరెక్టర్ , ఇండియన్ పోలీస్ ఆఫీసర్ (ఐ.పి.ఎస్) వి.వి.లక్ష్మీనారాయణ , ప్రెసిడెంట్ ఆఫ్ ది ఈవెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి , గౌరవ అతిథి గూడెల్లి శివప్రసాద్ సైకాలజిస్ట్, ఫౌండర్ ఆఫ్ ఈసీజీ మరియు హోస్ట్ ఆఫ్ ది ఈవెంట్హొచిట్టి రెడ్డి హారిక- భగవాన్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించారు ముఖ్యఅతిథి వి.వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి వివేకానంద స్వామి ని, అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకొని,విద్యార్థులు భవిష్యత్తులో బంగారు బాటలు వేయాలని, తల్లిదండ్రులు మరియు గురువులు ఎక్కడ కలుస్తారో అక్కడ విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలాగా అవుతుందని చెప్పారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని,విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు వారే ముఖ్య అతిథిగా రావాలని, విద్యార్థుల యొక్క సంతకం భవిష్యత్తులో ఒక ఆటోగ్రాఫ్ గా మారాలని కోరారు. గౌరవ అతిథి గూడెల్లి శివప్రసాద్ మాట్లాడుతూ,ఈ రోజుల్లో సెల్ ఫోన్ వల్ల జరిగే నష్టాలగురించి వివరించారు. ప్రెసిడెంట్ ఆఫ్ ది ఈవెంట్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థి పై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టి, భవిష్యత్తులో మంచి పేరు తీసుకువచ్చేలా, చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా ముందుండే విధంగా తయారు చేస్తామని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఆర్బిట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాట్లాడుతూ,వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం,విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయటంలో యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కష్టపడుతున్నారని చెప్పారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, స్పీచెస్,స్కిట్స్, పాటలు మరియు నృత్యాల ప్రదర్శన ద్వారా తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాన్ని పర్వ వశింపచేసేలా చేశారు. విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాల నిరంతరం శ్రమిస్తున్నందుకు తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ %ఆ% కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి,డైరెక్టర్ సిహెచ్ హారిక రెడ్డి అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మధుకర్, కళ్యాణి,సారంగపాణి, వహీదా బేగం,జావిద్ ఖాన్, షర్మిల,వెంకటేష్,రంజిత్, వినయ్ కుమార్,రాహుల్ రాజ్,ఇంద్రాణి,రాజ్ కుమార్, రూపా దేవి,శ్రీకాంత్,కృష్ణవేణి, శ్వేతారెడ్డి,ప్రశాంత్,శ్వేత, ప్రవళిక,సాయి కళ్యాణ్, రజిత,రాధిక మరియు విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఫిబ్రవరి 12 మనవార్త ప్రతినిధి**

వెల్దండ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయి నష్టపోయిన కొమ్ము లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డితో కలిసి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వ్యక్తిగతంగా 10000 రూపాయల ఆర్థిక సాయంని అందజేశారు. అదేవిధంగాఇల్లుకాలిపోయినందుకు గాను ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, దాసరి మహేష్, గంగపు అంజి, మారేపల్లి శ్రీను, సిమ్మల తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, చంద్రయ్య, సత్యం, ఉడుత పరమేష్, భరత్ గౌడ్, గడుసు రాజేష్,గంగపు ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

## కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా....



**ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం రోజు తుర్కపల్లి మండలం కేంద్రంలో మండల నాయకులు , కార్యకర్తలతో ప్రభుత్వ విప్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీతో పాటు , నేను అండగా ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల , గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు ఇటీవల పలు పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తూ..పాత , కొత్త అనే తేడా లేకుండా కలిసికట్టుగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు , వచ్చిన మార్పుల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తుందని , రైతు భరోసా , రైతు భీమా , ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు , గృహజ్యోతి , రైతు రుణమాఫీ , ఉచిత విద్యుత్ , 500 లకు వంట గ్యాస్ , మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలన్నారు. నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉంటే ప్రజా ప్రతినిధులుగా అవుతారని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి సి లకు స్థానిక సంస్థల్లో 42 శాతం కేటాయిస్తూ చట్టం చేయాలి




**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 13 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ లో జాతీయ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల అవలంబిస్తున్న విధానాలను ఖండిస్తూ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ప్రభుత్వం తన చిత్తశుద్ధిని కనబరచాలని తెలియజేశారు గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తే బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ తప్పించుకోవడానికి అనేక మార్గాలను వెతుకుచున్నట్లుగా ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు సంవత్సన్నారా కాలంగా బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే జనాభా బీసీ కులగనలను చేయలేదు బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ ఓసిల జనాభాను ఎక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు తగ్గించే విధంగా కుట్రపన్ని న విధానాన్ని బీసీ సమాజం చూస్తోందని . ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కాడని ఇవాళ బీసీలను జనాభా తక్కువ చేసి చూపిస్తూ బీసీ రిజర్వేషన్లు గండి కొట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఇదే పద్ధతి కొనసాగిస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తగిన గుణపాఠం జరుగుతుందని ప్రభుత్వాన్ని పెద్దవా చేశారుఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమలాపురం సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్ జిల్లా నాయకులు కాసోజు రామాచారి తదితరులు ప్రసంగించారు

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల,కార్యకర్తల విస్తృత స్థాయి సమీక్ష సమావేశం



**ఫిబ్రవరి12బీ హన్మకొండ జిల్లా, పరకాల మండలం (మన వార్త ప్రతినిధి రమేష్)**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమని, బి ఆర్ ఎస్, బిజెపి నాయకులకు కులగణన పై మాట్లాడే నైతిక అర్హత లేదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో పరకాల టౌన్ మరియు పరకాల,నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ%ఆ% రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలనీ,అలాగే కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ క్రమశిక్షణతో ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై దృష్టి సాధించామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు.

## 108 బంగారు పద్మ పుష్పాలతో స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన



**అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ..**

**మానేపల్లి రామారావు చేతుల మీదుగా నూతన అన్న ప్రసాదమండపం ప్రారంభం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా నేటి వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు స్వామి వారి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చేతుల మీదుగా ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే నూతన అన్న ప్రసాద మండపాన్ని ప్రారంభించడం జరిగింది. నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చేతులమీదుగా భక్తులకు నిత్యాన్న ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం 6:30 కు వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు బేడ బుడగ జంగాల సంఘాలకు అందాలి



**ఫిబ్రవరి 12 మన వార్తా ప్రతినిధి**

బేడ బుడగ జంగాల తాలూకా అధ్యక్షుడు కళ్యాణ వెంకటయ్య ఉపాధ్యక్షుడు సిరిగిరి వెంకటయ్యచారకొండ మండల కేంద్రంలో ఈరోజుబేడ బుడగ జంగాల కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు కళ్యాణమువెంకటయ్యఉపాధ్యక్షుడు సిరిగిరి వెంకటయ్య. అడ్వైజర్ కమిటీ మెంబర్ శివ రాములు అధ్యక్షన చారగొండ మండలంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చారగొండమండల బేడ బుడగ జంగాల అధ్యక్షునిగా కొండపల్లి శీను. ఉపాధ్యక్షునిగా మోతే అంజనేయులు. ప్రధాన కార్యదర్శిగా చిత్తారి వెంకటేష్. ప్రచార కార్యదర్శిగా వాన రాశి కోటయ్య. కోశాధికారి మోతే రాజు. సహాయ కార్యదర్శి తుర్పాటి మల్లేష్. కొండపల్లి ముత్యాలు. చిత్తారి రవి. ముఖ్య సలహాదారులు కొండపల్లి రామస్వామి. మోతే రామస్వామి. సిరిగిరి వెంకటయ్య. వాన రాశి కృష్ణయ్య. కార్యవర్గ సభ్యులు మహేష్. సుధాకర్. సత్యం. శీను. కిష్టప్ప. కోటయ్య. కొండల్. శీను. శేఖర్. సైదులు. చంద్రయ్య. సైదులు. రవి. యాదగిరి. ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలలో చాలామంది నిరుపేదలు ఉన్నారని ప్రభుత్వ పథకాలు వారికి అందడం లేదని అందుకే మండల వారిగా నూతన కమిటీలు వేయడం జరిగిందని ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పథకాలు దళిత బంధువు. డబల్ బెడ్ రూమ్. కార్పొరేషన్ లోన్లు. ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు. భూమిలేని వారికి ప్రభుత్వం భూమి ఇచ్చే విధంగా కమిటీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇప్పించడం జరుగుతుందని అన్నారు.

# ఏడుగురి పేకాట రాయుళ్లు అరెస్ట్




**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)** బలరావ్ పేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై లక్షెట్టిపేట ఎస్సై, సతీష్ సిబ్బంధితో కలిసి దాడి చేసి 7 గురు పేకాటరాయుళ్ళను పట్టుకొన్నట్లు బుధవారం తెలిపారు. అయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన పేకాటరాయుల్ల నుండి 5బైకులు, 6సెల్ ఫోనులు, 13వేల రూపాయల నగదును స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన వారిలో బత్తుల రమేశ్, కోన తిరుపతి, బేర రాజయ్య, సంగ ఒధయ్య, గోర్క మల్లేష్, వనపర్తుల సుధాకర్, మండే సత్తన్నలను పట్టుకున్నట్లు తెలిపారు.

# ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



**గంభీరావుపేట ఫిబ్రవరి 12 మనవార్త ప్రతినిధి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మరియు మల్లారెడ్డిపేట, ముచ్చర్ల ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. తనిఖీలలో రికార్డులను జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లోని రికార్డులను పరిశీలించి, వాక్సినేషన్ లో పిల్లలకు అందించే టీకాలు వారి వయసును బట్టి 0-5పిల్లలకుక్రమ పద్ధతిలో, సరియైన రీతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా టీకాలు వేయించాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలని, రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని తీవ్రంగా మందలించి, పద్ధతి మార్చుకోకపోతే తగిన చర్యలు గైకొంటామని హెచ్చరించడమైనది. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులు, కుక్క కాటు రేబిస్ వ్యాక్సిన్ ను, పాము కాటు వ్యాక్సిన్ ను అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులకు సూచించినారు. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనం రహదారి లోపాలను, అంబులెన్స్ వచ్చే విధంగా రహదారి మరమ్మత్తుల గురించి మండల ప్రజాపరిషత్ అధికారికి నివేదిక అందించవలసిందిగా వైద్యాధికారికి సూచించినారు.

# 30 కేజీలదుప్పి మాంసాన్ని సాద్వి నం



**గంభీరావుపేట ఫిబ్రవరి 12 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో బుధవారం రోజున అడ్డగుట్ట ప్రాంతంలో కోనరావుపేట మండలానికి చెందిన గంట కొమురయ్య అనే వ్యక్తి దుప్పిని వేటాడి హతమార్చాడుఅని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీహరి ప్రసాద్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ, వేటాడి చంపిన దుప్పిని ముక్కలుగా చేసి విక్రయిస్తున్నాడు అన్న పక్కా సమాచారంతో ఫారెస్ట్ అధికారులు దాడి చేసి కొమరైన పట్టుకొని వచ్చిన నుండి 30 కేజీల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నామని, నిందితుడిపై కేసు

## పేదలకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్.



**-ఫిబ్రవరి 12 మనవార్త ప్రతినిధి....**
**-బాధిత కుటుంబాలకు 10,000 ఆర్థిక సాయం....**

కడ్తాల్ మండలంలోని మృతి చెందినమృతులకుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది.మండలంలో అనేక కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు తానున్నానని భరోసానిస్తుంది.బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ముత్తి తులసి దాస్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తులసి దాస్ కుటుంబాన్నిపరామర్శించారు. అనంతరం తులసీదాస్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తులసి దాస్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలు చెరో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామంలో వరికుప్పల నరసమ్మ కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.అనంతరం ట్రస్టు ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ. డాక్టర్ రాజునాయకులు పుట్టి శ్రీను గణేష్ రామచంద్రయ్య జంగయ్య రాజు పర్వతాలు కృష్ణ అంజి శ్రీకాంత్ రాజా దాసు శ్రీశైలం నరసింహ సాయి కృష్ణ నరసింహ మహేష్ రాములు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పరకాలనడికుడ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో పాల్గొన్నదొమ్మటి




**ఫిబ్రవరి12బీ హన్మకొండ జిల్లా: పరకాల మండలంబీ (మన వార్త ప్రతినిధి రమేష్)** ఈరోజు పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల 'మహాదేవ కన్వెన్షన్ హాల్" లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పరకాల పట్టణం, పరకాల మరియు నడికుడ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పాల్గొని రాబోయే ఎన్నికలకు సన్నద్ధత పై దిశా నిర్దేశం చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూన్న టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య..కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ మరియు ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం తీసుకురావడం, ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కాకుండా మన్మోహన్ సింగ్ ప్రధానిని చేసిన ఘనత సోనియా గాంధీ, రాహుల్ గాంధీది అని,ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల గుండె చప్పుడే కాంగ్రెస్ పార్టీ అని, పేదలను అన్ని విధాలుగా ఆదుకునే పార్టీయే హస్తం పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, కింటా సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, బిసి కమిషన్, కుల గణన, ఉద్యోగ నియామకాలు వంటి ఇలా అనేక పథకాలు ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడాలని అన్నారు. కార్యక్రమంలో, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామ్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ డిపార్ట్మెంట్ల నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్దపీట


## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాశ్



**-క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కేసీఆర్ క్రికెట్ కప్...**
**-మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

హనుమకొండ జిల్లా ఫిబ్రవరి12(మనవార్త ప్రతినిధి):సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో కేసీఆర్ క్రికెట్ కప్ 2025 టోర్నీని బుధవారం రోజున ప్రారంభించారు.కాగా 10వ డివిజన్ - 61వ డివిజన్ల మధ్య జరిగిన మ్యాచ్ను టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాశ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏండ్లలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణలో క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు.క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, నగదు బహుమతులు, ఇంటి స్థలాలు అందించిన ఘనత కేసీఆర్దే అని తెలిపారు గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను బలోపేతం చేసేందుకు గత బీఆర్ఎస్ హయాంలో క్రీడా మైదానాలను సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు తెలంగాణ నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిస్తున్నారని, వారందరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.ఉద్యమ నేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరధిలో వివిధ క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రతీ ఏటా క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు క్రీడల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,పోటీ తత్వం, గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణాలు పెంపొందుతాయని వివరించారు.ఓరుగల్లు క్రికెట్ క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు కాకతీయ క్రికెట్ అకాడమీతో కలసి కేసీఆర్ క్రికెట్ కప్ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ , కార్పొరేటర్లు చెన్నం మధు, బోయినపల్లి రంజిత్ రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు, నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.**
**గజ్వేల్ ఫిబ్రవరి 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ మొన్న అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు మృతి చెందిన రవీందర్ కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. మృతుని ఆర్థిక బాధలు తట్టుకోలేక మృత్యువాత పడటంతో కుటుంబనికి పెద్ద దిక్కు లేకుండా పోవడం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. ఇటీవలే రవీందర్ తండ్రి మల్లయ్య కూడా ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అన్నారు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఇలాంటి దురదృష్ట సంఘటన జరగడం పట్ల వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, నాయకులు యాదగిరి, బిక్షపతి, నరేష్ మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం



**జమ్మికుంట, ఫిబ్రవరి 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంటలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి) లో కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మైన అతిపురాతనమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయ%శీ% (బొమ్మల గుడి) షెడ్ శీతిః 86వ బ్రహ్మోత్సవాలు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం అన్నపూర్ణ విశాలాక్ష్మి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవ%శీ% కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ ట్రస్టీ అయిన కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.వేదపండితుల మంత్రోచ్చారణ తోఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తిలకించి తరించారు.13వ తేదీ గురువారం పెద్ద రథం,14వ తేదీన శుక్రవారం చిన్న రథం ఊరేగింపు,15వ తేదీ శనివారం పవళింపుసేవ,ఏకాంత సేవ స్వామి వారి గర్భాలయ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవాసమితి,ఆలయ కార్యనిర్వహణాధికారి,ప్రధాన అర్చకులు తెలిపారు.బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలి..




**-టీబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...**
**-DTCO రవీందర్ రెడ్డి...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 12( మన వార్త ప్రతినిధి):**భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీబి ముక్త్ గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో నీక్షయ్ శివిర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో టిబి లక్షణాలు ఉన్నవారికి ఆధునిక యంత్రం ద్వారా టిబి పరీక్షలు నిర్వహించినారు. అవసరమయిన వారికి ఎక్స్రే లు తీసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలలో ఎక్కువగా దుమ్ము, ధూళి, పొగ ఉన్న ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుంది.కావున టిబి వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు చేయించుకోవాలని టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాజి రెడ్డి,వావివాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ కార్తిక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్,మెప్మా ఎడిఎంసీ మానస,పి పి ఎం కో ఆర్డినేటర్ అశోక్ ఆరోగ్యశాఖ సిబ్బంది రాధా,నరేందర్ మరియు ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత




**జహీరాబాద్, ఫిబ్రవరి 12 (మన వార్తా):** ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే కోవిన్ బియ్యాన్ని చిరాక్ పల్లి వద్ద అధికారులు పట్టుకున్నారు. చిరాక్ పల్లి పోలీసులు, సివిల్ సప్లయ్ అధికారులు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని జప్తు చేశారు. హైదరాబాద్ నుండి మహారాష్ట్ర కు డీసీఎం నెంబర్ కేఏ 32 సి 0906 లో మొత్తం115 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని బియ్యం యజమానులు శివానంద, వెంకట రాథోడ్, పాండు, డీసీఎం యజమాని సిద్దు, డ్రైవరు సంగమేష్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిరాక్ పల్లి ఎస్ఐ రాజేదర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత...

**-ఎస్సై శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ప్రజల నుండి పిడిఎస్ రైస్ అక్రమంగా కొనుగోలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గంట సమ్మవ్వ-కొమురయ్య అనే భార్యా భర్తలు పిడిఎస్ రైస్ అక్రమంగా కొనుగోలు చేస్తున్నారని పక్కా సమాచారంతో పోలీస్ సిబ్బంది వెళ్లి రహీంఖాన్ పేట గ్రామంలో పట్టుకొని 1.5 క్వింటాల్ బియ్యం స్వాధీనపరచుకొని వారిద్దరిపై కేసు నమోదు చేసి బుధవారం రోజున రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ బియ్యం పక్కదారి పట్టించిన పోలీసులకు సమాచారం తెలియజేయాలని అక్రమంగా తరలించిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## గాలిపల్లి లో జిల్లా స్థాయి బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్..

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 12 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం ఆదేశానుసారం రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫిబ్రవరి 16 ఆదివారం రోజున నిర్వహించబడునని జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముస్కు మల్లారెడ్డి,సింగారపు తిరుపతి,మండల కార్యదర్శి మామిడి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి పోటీలలో పాల్గొను బాల బాలికలు తేది 01-04-2009 తర్వాత జన్మించి,55 కిలోల బరువు దాటకుండా ఉండాలని వారి వెంట ఒరిజినల్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ లేదా ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకొని ఈ నెల 16వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు క్రీడా మైదానంలో రిపోర్టు చేసి ఇట్టి పోటీలను విజయవంతం చేయగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు.సాన బాబు: 944035042 మామిడి శ్రీనివాస్: 9966374646 ఈ నెంబర్లకి ఫోన్ చేసి వివరాలు తెలుపగలరని అన్నారు.

# పోస్ట్ కార్డు లతో నిరసన..



**జమ్మికుంట, ఫిబ్రవరి 12( మన వార్త ప్రతినిధి):** విద్యార్థులకు,యువతులకు రాహూల్ గాంధీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని బీ ఆర్ ఎస్ వి నాయకులు పోస్ట్ కార్డులతో నిరసన తెలిపారు. మహిళలకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని జమ్మికుంట బి ఆర్ ఎస్వి టౌన్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జమ్మికుంట బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడం కోసం అనేక హామీలు ఇచారని,రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి సభలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు స్కూటీలు ఇస్తానని, అదేవిధంగా పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు పదివేల రూపాయలు, ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15 వేల రూపాయలు, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 25 వేల రూపాయలు, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు 50వేల రూపాయలు విద్యా జ్యోతి పథకం కింద ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నర గడచినా ఇప్పటివరకు వాటి ఊసే ఎత్తట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పిన హామీలు అమలు చేయాలని రాహుల్ గాంధీ కి పోస్ట్ కార్డు ద్వారా నిరసన తెలిపి , ఇచ్చిన హామీల గురించి పోస్ట్ కార్డు ద్వారా రాహుల్ గాంధీకి చేరేలా వారి అడ్రస్ కు పోస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా విద్యావంతులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యను వ్యాపారం చేసి నేడు రాజకీయం చేయబోతున్న ఊట్కూరి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించాలని విద్యాసంస్థల పేరు ఆల్ఫోర్స్ బ్రాండ్ గా చేసుకుని ఊట్కూరి నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అని ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే నరేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని విద్యాసంస్థల పేర్లు ఎక్కడ వాడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రాపర్తి అరవింద్ గౌడ్, చాతల రంజిత్ ,ఒట్టే నాగదేవ్, శిరీష, లావణ్య, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్య ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్ ను గెలిపించుకుందాం...



**-టీవీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 12( మన వార్త ప్రతినిధి ):** ఉపాధ్యాయ,అధ్యాపక,లెక్చరర్ల బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ ను గెలిపించాలని ధనస్వామ్య రాజకీయాలను ఓడించి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్ ను గెలిపించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు.జమ్మికుంటలో బుదవారం ఏర్పాటు చేసిన టీపీటీఎఫ్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి హాజరై మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకుని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతామని అన్నారు.విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించేలా ఉద్యమిస్తామన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటాడన్నారు. విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తారని, ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తారని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు.కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులను మోసం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి తగిన బుద్ధి చెప్పాలన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయులకు విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు . పలు ఉపాధ్యా సంఘాలు మద్దతిస్తున్నామని తెలికారు.ఈ సమావేశంలో టీపీటీఎఫ్ నాయకులు మర్రి అవినాశ్, కొండపాక తిరుపతి,కోడిగూటి తిరుపతి, దొంత హరికిషన్, శీలం సారభద్రస్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లండ్‌ను ఊడ్చేసిన భారత్




ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. అహ్మదాబాద్ వేదికగా బుధవారం ఏకపక్షంగా సాగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది.ఈ గెలుపుతో సగర్వంగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీయగా.. మార్క్ వుడ్(2/45) రెండు వికెట్లు పడగొట్టాడు. సకీబ్ మహ్మూద్, గస్ అట్కిన్సన్, జోరూట్ తలో వికెట్ తీసారు.తేలిపోయిన ఇంగ్లండ్..అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.చెలరేగిన ఓపెనర్లు..భారీ లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు మెరుగైన ఆరంభాన్ని అందించారు. ఓపెనర్ల దూకుడైన బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ 6 ఓవర్లలోనే 60 పరుగులు చేసింది. కానీ అర్ష్‌దీప్ సింగ్ వరుస ఓవర్లలో బెన్ డకెట్(34), ఫిల్ సాల్ట్(23) పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 60 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. టామ్ బాంటన్ సైతం భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. జోరూట్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. జోరూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు.